గారడీ తప్పా.. పాలన జీరో..

● రుణమాఫీ మార్గదర్శకాలు సరికాదు ● ఎంపీ డీకే అరుణ

మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 16 : కాంగ్రెస్ పాలనలో గారడీ తప్పా పాలనేమీ లేదని ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డితో కలిసి ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర నిధుల ద్వారా జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. జడ్చర్లలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి రహదారి నిర్మాణ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామని, ఆ నిధులు కేంద్రం నుంచి మంజూరయ్యాయని తెలిపారు. అబద్ధపు హామీలిచ్చిన కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు. మార్గదర్శకాల పేరుతో రుణమాఫీకి ఎగనామం పెట్టేందుకు రేవంత్ సర్కారు చూస్తున్నదన్నారు. ఎన్నికలకు ముందు షరతులు లేకుండా బ్యాంకుల్లో రుణం తెచ్చుకోవచ్చన్న రేవంత్ ఇప్పుడెందుకు జిల్లాలు తిరుగుతూ సూచనలు తీసుకుంటున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. వరంగల్‌లో డిక్లరేషన్ ప్రకటించేముందు ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. బోగస్ గ్యారెంటీల పేరిట ప్రజలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వీరబ్రహ్మచారి, ప్రశాంత్, నర్సింహులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గ్రావిటీ కెనాల్ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యాలు..

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జూలై 16 : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గ్రావిటీ కెనాల్‌ను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రావిటీ కెనాల్ ద్వారా మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి, వనాయకుంట, మాగనూరు మండలం వడ్డాట్ గ్రామాల చెరువులను నింపడం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసం పాటుపడుతానని వెల్లడించా రు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనకు తెలుపాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు లక్ష్మిరెడ్డి, గోపాల్‌రెడ్డి, గణేశ్‌కుమార్, నాగేందర్, రవికుమార్, రమేశ్ తదితరులు ఉన్నారు.

మక్తల్, జూలై 16 : ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో నిర్వాహకులు

మక్తల్, జూలై 16 : కర్ణాటకలోని దావనగిరిలో జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో మక్తల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలను సాధించినట్లు డ్రాగన్ చోటే స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శాలంబిన్ ఉమర్ తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఈనెల 14న కర్ణాటక రాష్ట్రంలో జరిగిన టోర్నమెంట్‌లో విద్యార్థులు దీక్షిత, నిహాల్, మాయ, అక్షయ్, అక్షయ బంగారు పతకాలు సాధించారన్నారు. అలాగే నాగేశ్వరి, అక్షయ, కన్నయ్య వెండిపతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అమ్రేశ్, అంజన్ ప్రసాద్, ఉషా పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి

భూత్పూర్,జూలై 16 : సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మత్స్య సహకార సంఘం జిల్లా మాజీ చైర్మన్ మనెమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల తాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఫరీద్‌కు వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయకుమార్, వెంకట్రాములు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE, R.R.DISTRICT, AT : L.B.NAGAR
O.P.No. 248 of 2022

Between:-
Taher Binabdulall Busraavi and another ...Petitioners
And
T.S.R.T.C. and others ...Respondents

To,
Mohd Nazeer S/o. Mohd. Shaik Ahmed, Aged about 47 years, Occ: RTC Driver, R/o. H.No: 2-86, Mahaboobnagar town and District, (Respondent-No.3)

Whereas, Taher Binabdulall Busraavi and another, have instituted the above claim against you for compensation. You are hereby summoned to appear before this Hon'ble Court by person or through an Advocate on Dated: **13-08-2024** at 10.30 A.m. to answer the same, failing which the case will be disposed off exparte.

(By the Order of the Hon'ble Court)
Sd/- **B.Jayakar**
P Sangameshwar,
Advocates
106, B-Block, Prajay Alkapuri Apartment, Green Hills Colony, R.R.Dist.

ప్రతిమొక్కనూ బతికించాలి

భూత్పూర్, జూలై 16 : నాటిన ప్రతిమొక్కను బతికించాలని మాజీ ఎంపీ కదిరె శేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని మద్దిగట్ల గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి

● అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, జూలై 16 : ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) అశోక్‌కుమార్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు నాలుగేండ్ల పాటు ఒకేచోట పని చేస్తున్నట్లయితే వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్నారు. రెండేండ్లకు పైబడి పనిచేస్తున్న వారికి బదిలీ ఆప్షన్ ఉంటుందన్నారు. జీవో నెంబర్ 80 ప్రకారం బదిలీలు, ఆప్షన్లకు సంబంధించి కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారు, భర్తీ చేయాల్సిన ఖాళీ పోస్టులు, బదిలీపై వెళ్లే ఉద్యోగుల ఖాళీ వివరాలు, జోనల్, మల్టీ జోనల్ పరిధిలోకి వచ్చే వారి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లయ్, నీటిపారుదల, ఎస్సీ కార్పొరేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌రిజిస్ట్రార్, జిల్లా ట్రెజరీ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంపై అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరు కాని అధికారుల నివేదికను తెప్పించాలని ఏవో నర్సింగరావును ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి జాన్‌సుధాకర్, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి, డీఆర్డీవో రాజేశ్వరి, డీఈవో అబ్దుల్ ఘని, ఆర్ఎంవో పావని తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి

మిడ్జిల్, జూలై 16 : ప్రజలు ప్రశాంత వాతావరణంలో మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలని సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొహర్రం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్సై అశోక్‌బాబు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, ఉన్నారు.

రహదారి పనులు వేగవంతం

బాలానగర్, జూలై 16 : బాలానగర్–గంగాపూర్ రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు ఆర్ అండ్‌బీ అధికారులు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం రహదారి నిర్మాణ పనులకు ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. మంగళవారం రహదారి నిర్మాణం పనుల్లో భాగంగా అధికారులు సర్వే పనులు చేశారు. నిర్మాణం పూర్తయితే బాలానగర్ నుంచి తలకొండపల్లి, జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవాబ్‌పేట, జూలై 16 : మండలంలోని రుద్రారం శివారులో గల గద్దగుండు వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో నవాబ్‌పేటకు చెందిన ఈసూరి యాదగిరి(24) మృతిచెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఈసూరి యాదగిరి జిల్లా కేంద్రం నుంచి నవాబ్‌పేట వైపు వస్తుండగా, నవాబ్‌పేట నుంచి జిల్లా కేంద్రానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గద్దగుండు వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదగిరికి తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు.

చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాజు అజాగ్రత్తగా, వేగంగా బస్సు నడపడం వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. యాదగిరి సోదరుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ బోల్తా.. ఇద్దరికి గాయాలు

మూసాపేట(అడ్డాకుల), జూలై 16 : అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామ జాతీయ రహదారిపై లారీ బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు ఆలుగడ్డ లోడుతో వెళ్తున్న లారీ మంగళవారం శాఖాపూర్ జాతీయ రహదారిపైకి రాగానే అదుపు తప్పి చెట్లపొదల్లోకి దూసుకెళ్ళింది. దీంతో లారీ బోల్తా పడింది. అందులో ఉన్న డ్రైవర్ సంజయ్‌కి కాలుకు బలమైన గాయాలు కాగా, మరో వ్యక్తి రాహుల్ యువకుడికి స్వల్ప గాయాలతో బతికి బయటపడ్డారు.

డబుల్ బెడ్రూం పనులను వెంటనే పూర్తి చేయాలి

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్,జూలై 16 : మండలంలో కొత్తగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూం ఇండ్ల పనులను వెం టనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి డబుల్‌బెడ్రూం పనుల వివరాలను ఎ మ్మెల్యేకు వివరించారు. మద్దిగట్లలో 80 ఇండ్లు, కొత్తూర్‌లో 40 ఇండ్లు, నర్సింగాపూర్‌లో 24ఇండ్ల వివరాలను తెలిపారు. పనులు ఆగినందునా ఎమ్మెల్యే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నెలరోజుల్లో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రావులపల్లిలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

చినుకు పడితే చిత్తడే

బురదమయంగా మారిన మద్దూర్ బస్టాండ్

మద్దూర్(కొత్తపల్లి), జూలై 16 : మద్దూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం చినుకు పడితే చిత్తడిగా తయారవుతున్నది. మట్టి మొత్తం బురదగా మారి ప్రజలు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది తిరిగే బస్టాండ్ ఆవరణ మొత్తం బురదమయంగా మారడంతో నడవలేక జారిపడిన ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలి

దేవరకద్రలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

దేవరకద్ర, జూలై 16 : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని టీచర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల పుర వీధుల గుండా అమ్మమాట- అంగన్‌వాడీబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఉన్నారు.

చిన్నారుల ర్యాలీ..

కృష్ణ, జూలై 16 : మండలంలోని గుడెబల్లూర్, చేగుంట, కున్సి తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఇంటింటికీ తిరిగి రెండేండ్లు నిండిన పిల్లల పేర్లు నమోదు చేసుకున్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, జూలై 16 : మూడేళ్లు నిండిన పిల్లలను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐపీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన తల్లిండ్రులును కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట అంటూ ర్యాలీ నిర్వహించారు.

చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన

మరికల్, జూలై 16 : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో చిన్నారులకు విద్యాబోధన అందిస్తున్నామని, మూడేండ్లలోపు పిల్లలను బడికి పంపించాలని మక్తల్ సీడీపీవో సరోజిని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేశ్వరి, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రాజేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

మరికల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నారాయణపేట, జూలై 16 : ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి మంగళవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాల వల్ల చాలా మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేకపోతారన్నారు. 2018 నుంచి తీసుకున్న రుణాలకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని చెప్పడం సరికాదన్నారు. ఆంక్షలను ఎత్తివేసి అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ధన్వాడ, జూలై 16 : కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి, ధన్వాడ సింగిల్‌విండో వైస్ చైర్మన్ బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డిసెంబర్ 9వరకు బ్యాంక్‌లో రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన మర్గదర్శకాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.

చేతగానితనంతోనే రుణమాఫీకి షరతులు

మక్తల్, జూలై 16 : రైతు రుణమాఫీ చేయడం చేతగానే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీలో షరతులు పెడుతున్నదని టీడీపీ పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలు లేకుండా రైతుల రుణాలను మాఫీ చేయాలన్నారు.

26నుంచి ఫొటో ఎక్స్‌పో

పాలమూరు, జూలై 16 : తెలంగాణ రాష్ట్ర ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో ఫొటో ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఊరూరా పీర్ల సందడి

మక్తల్‌లో పీర్లచావిడిని దర్శించుకుంటున్న భక్తులు

దేవరకద్ర, జూలై 16 : మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ రకాల పాటలు, నృత్యాలు, బొడ్డెమ్మలతో అలాయి చుట్టూ తిరుగుతూ యువకులు, మహిళల, ప్రతి రోజూ పీర్లదగ్గర ఉత్సాహంగా గడుపుతున్నారు. గ్రామాల్లో చావిడిలో పీర్లు కొలువు దీరాయి.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఊట్కూర్, జూలై 16 : మొహర్రం వేడుకల్లో భాగంగా ఊట్కూర్, పగిడిమర్రి గ్రామాల్లో హసన్, హుసేన్ పీర్ల దర్గాలను మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబైన హుసేన్‌సాబ్ పీర్లు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల): జూలై 16 ః కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు వివిదగ్రామాల్లో పీర్లను వేడుకలకు ముస్తాబు చేశారు. బొమ్మబీరుపల్లి ఏఎస్సై ఆత్మకూర్, వీరేశ్‌కుమార్, సాయినాథ్‌లు దుస్తులు వితరణ చేశారు.

దట్టీల సమర్పణ

మక్తల్, జూలై 16 : పీర్ల పండుగను పురస్కరించుకొని మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి మండలంలోని చిట్యాలలో పీర్లకు దట్టీలు సమర్పించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దట్టీలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మారుతి గౌడ్ పాల్గొన్నారు.

వినాయక ప్రతిమలు ధ్వంసం

దండగులు ధ్వంసం చేసిన వినాయక ప్రతిమలు

మక్తల్, జూలై 16 : వినాయక విగ్రహాల తయారీ షెడ్డులో ఉన్న గణనాథుడి ప్రతిమలను మంగళవారం గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. మక్తల్ మున్సిపాలిటీలోని ఉమామహేశ్వర ఆలయ స్థలంలో వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. గుర్తు తెలియని దుండగులు 10వినాయక ప్రతిమలను ధ్వంసం చేసినట్లు నిర్వాహకుడు సతీష్ తెలిపారు. రూ.3లక్షల నష్టం వాటిల్లిందని తెలిపాడు. కారకులైన వారిని గుర్తించి ఎస్సైచర్యలు తీసుకుంటామని భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

ఆయిల్‌పాం సాగుకు ప్రోత్సాహం

పాలమూరు, జూలై 16 : జిల్లాలో ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి బి.వేణుగోపాల్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో సాగు చేయాలని నిర్ణయించగా, ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 2,500 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 25మంది రైతులు 134 ఎకరాల్లో వచ్చిన 130టన్నుల గెలలను మార్కెట్‌కు తరలించారన్నారు.

సామాజిక రుగ్మతలపై అవగాహన

పాలమూరు, జూలై 16 : ఆడపిల్లలపై వివక్ష తగదని, స్వేచ్ఛగా పనిచేసుకునే వాతావరణం కల్పించాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పీయూలోని లైబ్రరీ ఆడిటోరియంలో ప్రవాహ ఆర్గనైజేషన్, సోషల్ వర్క్ విభాగం సంయుక్తంగా సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ భ్రూణ హత్యలు నిర్మూలించాలని, కాలేజీల్లో, పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, కన్వీనర్ పర్వతాలు, కో కన్వీనర్లు గాలెన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

సమీక్షలో కలెక్టర్ విజయేందిర బోయి

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి హాజరయ్యారు.
– మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 16

యూపీహెచ్‌సీ పరిశీలన

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

జడ్చర్ల, జూలై 16 : జడ్చర్ల మున్సిపాలిటీలోని యూపీహెచ్‌సీని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మంగళవారం పరిశీలించారు. గదులు, ల్యాబోరేటరీని పరిశీలించారు. డెంగీ, మలేరియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వానకాలం నేపథ్యంలో డ్రై డే నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జడ్చర్లలోని అమ్మ ఆదర్శ పాఠశాలను పర్యవేక్షించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మణిప్రియ తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి డీఎస్సీ పరీక్షలు

పాలమూరు, జూలై 16 : ఈనెల 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు 13రోజుల పాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరీక్షలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయం (క్రిష్టియన్‌పల్లి), జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాల (ధర్మాపూర్) రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్, ఐడీకార్డుతో రావాలని సూచించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

హన్వాడ, జూలై 16 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట, టంకర, హన్వాడలోని కాస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజునాయక్ పాల్గొన్నారు.

టిఫిన్‌సెంటర్‌లో తనిఖీలు

జడ్చర్ల, జూలై 16 : జడ్చర్ల మున్సిపాలిటీలోని సింధూర టిఫిన్ సెంటర్‌లో మంగళవారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్య తనిఖీ నిర్వహించారు. హోటల్‌లోని పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతోపాటు ఆహారంలో నాణ్యతగా లేకపోవడం వల్ల హోటల్ యజమానికి రూ.3వేల జరిమానా విధించారు. నిబంధనలు పాటించకుంటే రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. కమిషనర్ వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఇల్లు దగ్ధం

దేవరకద్ర, జూలై 16 : దేవరకద్ర పట్టణంలో మండల కేంద్రంలోని తెలుగువీధిలో మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం దేవరకద్రలో తెలుగువీధిలో నివాసముంటున్న తెలుగుయాదమ్మ ఉదయం ఇంటికి తాళంవేసి వ్యవసాయ పనులకు కూలికి వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి ఇంట్లో ఉన్న బీరువా, ఫ్రిజ్ తదితర సామగ్రి పూర్తిగా దగ్ధమై పొగలు రావడంతో చుట్టుప్రక్కల ప్రజలు గ్రహించి మంటలు ఆర్పారు. విషయం తెలుసుకున్న తాసీల్దార్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

రికవరీ సెల్‌ఫోన్ల అందజేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూలై 16 : రికవరైన సెల్‌ఫోన్లను పోలీసులు మంగళవారం యజమానులకు అందజేశారు. చింతకుంట మండలం బండర్‌పల్లికి చెందిన బాలకృష్ణ, దమగ్నాపూర్‌కు చెందిన రామాచారి, ఉంద్యాలకు చెందిన మహేందర్‌ల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. ఎస్సై శేఖర్ తమ సిబ్బందితో కలిసి, ఆయా ఫోన్ల సిగ్నల్స్ ద్వారా పట్టుకొని యజమానులకు అప్పగించారు.

వ్యక్తులను బైండోవర్ చేసిన పోలీసులు

దేవరకద్రరూరల్ (చిన్న చింతకుంట) జూలై 16 : చిన్న చింతకుంట మండలం గూడూరు గ్రామానికి చెందిన సిరిగిరి కృష్ణయ్య కుటుంబ సభ్యులు,